

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 05-07-2026 | సంపుటి - 29 | సంచిక -43 | రూ : 4 | పేజీలు: 8


# దోచుకునేందుకు కాచుక్కూర్చున్నారు

- పదేళ్ల పాలనలో కేసీఆర్‌కు రూ.లక్ష కోట్లు.. రాష్ట్రానికి రూ.8.21 లక్షల కోట్ల అప్పులు
- తప్పులు చేసిన వాళ్లు మళ్లీ వస్తే రాష్ట్రంలో ఫోన్ కూడా స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితి ఉండదు
- మిడ్జిల్ మండలానికి నా ప్రాణమిచ్చినా తక్కువే
- కృతజ్ఞతా వందన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



**మహబూబ్‌నగర్, జూలై 4:**

'మళ్లీ రావాలి.. రావాలి అంటూ అల్లుడు, కొడుకు గల్లీగల్లీలో సమావేశాలు పెడుతున్నారు.. తెలంగాణను దోచుకునేందుకు కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్నారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అప్పులు, తప్పులు చేసిన వాళ్లు మళ్లీ వస్తే రాష్ట్రంలో ఫోన్ కూడా స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితి ఉండదని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం 2006లో మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ జడ్పీటీసీ సభ్యుడిగా మొదలైంది. ఎన్నికై 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజకీయ ప్రస్థానానికి జన్మనిచ్చిన మండలవాసులకు కృతజ్ఞత తెలిపేందుకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞతా వందన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేటలోని పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి, నాటి ఆత్మీయులు, అనుచరులతో మాటామంతీ నిర్వహించారు. తర్వాత మిడ్జిల్‌కు చేరుకొని బీఆర్ అంబేడ్కర్, స్థానిక నేత ద్యాప గోపాల్‌రెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. సభా ప్రాంగణానికి చేరుకుని రూ.47.08 కోట్లతో మిడ్జిల్‌లో చేపట్టనున్న **తరువాయి 2లో**




# కంప్యూటర్ సైన్స్‌కే తొలి ప్రాధాన్యం

- ఇంజినీరింగ్‌లో 79,313 సీట్లకు మాక్ కేటాయింపులు
- తొలివిడత.. 7 వరకు ఆప్షన్లు మార్చుకునే అవకాశం
- 10లోగా ఎప్‌సెట్ తొలివిడత తుది కేటాయింపులు

హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్స్, ఐటీ ఆధారిత కోర్సులకు ఎక్కువ డిమాండ్ ఉంది. కొత్తగా ప్రవేశాలు కోరు కుంటున్న విద్యార్థులు కంప్యూటర్‌సైన్స్, అనుబంధ కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించిన తొలివిడత కౌన్సెలింగ్ మాక్‌సీట్ల కేటాయింపు వివరాలు శనివారం వెల్లడయ్యాయి. రాష్ట్రంలోని 175 కళాశాలల్లో కన్వీనర్ కోటాలో అన్ని బ్రాంచీల్లో కలిపి మొత్తం 88,053 సీట్లు అందుబాటులో ఉంటే..మాక్ కేటాయింపుల్లో 79,313 సీట్లు (90శాతం) **తరువాయి 2లో**

# పెరిగిన రద్దీ.. తప్పని నిరీక్షణ

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



- కొత్తగా 60 కోచ్‌ల కొనుగోలు ప్రక్రియలో రెండేళ్ల జాప్యం
- కేంద్రం నుంచి రాష్ట్రానికి బదిలీ ప్రక్రియ ఆలస్యం కావడమే కారణం
- పీక్ అవర్స్‌లో తీవ్ర రద్దీతో కొనసాగుతున్న ప్రయాణికుల ఇబ్బందులు
- వాల్యుయేషన్ పూర్తయ్యాకే కోచ్‌ల కొనుగోలుకు మార్గం సుగమం

హైదరాబాద్ : మెట్రోలో రద్దీ సమయాల్లో (పీక్ అవర్స్) ప్రయాణించే వారికి నిరీక్షణ తప్పేలా లేదు. రైళ్లలో రద్దీ సమస్యకు ఇప్పట్లో పరిష్కారం లభించే అవకాశాలు కనిపించడం లేదు. కొత్తగా 60 కోచ్‌లను కొనుగోలు చేసే ప్రక్రియ సుమారు రెండేళ్ల పాటు ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తుండటమే ఇందుకు ప్రధాన కారణం. మెట్రో ఫేజ్ 1 నిర్వహణను కేంద్ర **తరువాయి 2లో**

# ఆస్ట్రేలియా వస్తే చంపేస్తాం... ప్రధాని మోదీకి బెదిరింపులు

2లో



- ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ప్రధాని మోదీకి ఆన్‌లైన్‌లో హత్య బెదిరింపు
- మెల్‌బోర్న్ ఈవెంట్‌కు సంబంధించిన ఫేస్‌బుక్ పోస్ట్ కింద హెచ్చరికతో కూడిన కామెంట్
- రంగంలోకి దిగిన ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు.. ఐపీ అడ్రస్ ఆధారంగా దర్యాప్తు



# ముంబైని ముంచెత్తిన భారీ వర్షాలు

## స్కూళ్లు, కాలేజీలకు సెలవు!

- ముంబైకి భారీ వర్ష సూచనతో రెడ్ అలర్ట్ జారీ
- నేటి మధ్యాహ్నం నుంచి స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించిన బీఎంసీ
- థానే, పాల్ఘర్, రాయగఢ్ జిల్లాల్లోనూ అతి భారీ వర్షా ల అంచనా
- లోతట్టు ప్రాంతాలు జలమయం, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

ముంబై, జులై 4 : భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముంబై నగరానికి రెడ్ అలర్ట్ జారీ చేయడంతో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అప్రమత్తమైంది. నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో, విద్యార్థుల భద్రతను **తరువాయి 2లో**

# శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- పశ్చిమాసియా యుద్ధం వల్ల తలెత్తిన సంక్షోభాన్ని వ్యూహాత్మకంగా ఎదుర్కొన్నామని స్పష్టం
- చమురు రంగ కంపెనీలు రూ. 75,000 కోట్లకు పైగా నష్టాలను భరించాయని వెల్లడి
- ఇంధనం అందించే దేశాల సంఖ్యను 40కి పెంచుకున్నామన్న మోదీ



బలోత్రా (రాజస్థాన్), జూలై 4 : పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన 21వ శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా అధిగమించిందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. సరైన సమయంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, వ్యూహాత్మక ప్రణాళికలు మరియు పటిష్ఠమైన దౌత్యం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. శనివారం రాజస్థాన్ **తరువాయి 2లో**

# తీవ్ర వేడికి భగభగమంటున్న అమెరికా..

## 250వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రద్దు!

- విపరీతమైన వేడి కారణంగా వేడుకలు రద్దు
- తీవ్రంగా ప్రభావితమవుతున్న విద్యుత్ వ్యవస్థ

2లో



# దోచుకునేందుకు కాచుక్కూర్చున్నారు

మహబూబ్‌నగర్ : 'మళ్లీ రావాలి.. రావాలి అంటూ అల్లుడు, కొడుకు గల్లీగల్లీలో సమావేశాలు పెడుతున్నారు.. తెలంగాణను దోచుకునేందుకు కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్నారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అప్పులు, తప్పులు చేసిన వాళ్లు మళ్లీ వస్తే రాష్ట్రంలో ఫోన్ కూడా స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితి ఉండదని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం 2006లో మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ జడ్పీటీసీ సభ్యుడిగా మొదలైంది. ఎన్నికై 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజకీయ ప్రస్థానానికి జన్మనిచ్చిన మండలవాసులకు కృతజ్ఞత తెలిపేందుకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞతా వందన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేటలోని పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి, నాటి ఆత్మీయులు, అనుచరులతో మాటామంతీ నిర్వహించారు. తర్వాత మిడ్జిల్‌కు చేరుకొని బీఆర్ అంబేడ్కర్, స్థానిక నేత ద్యాప గోపాల్‌రెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. సభా ప్రాంగణానికి చేరుకుని రూ.47.08 కోట్లతో మిడ్జిల్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు డిజిటల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు.

**బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు**

"పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు రూ.లక్ష కోట్లు వచ్చాయి.. కానీ రాష్ట్రానికి రూ.8.21 లక్షల కోట్ల అప్పులు మిగిలాయి. ఆస్తులు, ఐశ్వర్యాలు, పదవులు కేసీఆర్ కుటుంబానికి, అప్పులు తెలంగాణ ప్రజలకు మిగిల్చారు. మళ్లీ అధికారంలోకి వచ్చి దోచుకునేందుకు కాచుకొని ఉన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని, డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తానని చెప్పి.. ఏదీ ఇవ్వని వారు మళ్లీ ఎందుకు రావాలి? బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు దండుకున్న దుర్మార్గులు వాళ్లు. వారు మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారు. ఆయన అసెంబ్లీకి రారు.. ప్రజా సమస్యలు ప్రస్తావించరు.. కానీ, అధికారంలోకి వస్తారట. ఆయన ఫామ్ హౌస్ నుంచి బయటకొచ్చే పరిస్థితి లేదు. వారు మా ప్రజాపాలన పోవాలని అంటున్నారు.. మేము రేషన్‌కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా ఇచ్చాం. రైతు రుణమాఫీ చేశాం. ధాన్యం కొనుగోలు చేసి రూ.80 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశాం. గంజాయి, డ్రగ్స్ అమ్మినోళ్లను జైల్లో పెట్టాం.. ఇవన్నీ చేసినందుకు మా ప్రజాపాలన పోవాలంటున్నారా?

**అవహేళన చేశారు..**

నల్లమల నుంచి ఎదిగిన నాకు ఏం తెలియదని అవహేళన చేశారు. నాకు గడీలు లేవు.. వారిలా అణచివేయడం తెలియదు. కానీ, పల్లె నుంచి వచ్చిన వ్యక్తిగా పేదల సమస్యలు తెలుసు.. సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతూ.. పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నాం. కులగణన చేసి వందేళ్ల సమస్యకు పరిష్కారం చూపాం. అహంకారానికి హద్దుండాలి. యుద్ధనౌక, పేదల గళం గద్దర్‌ను నాడు ఎర్రటి ఎండలో 4 గంటలు కూర్చోబెట్టిన వారికి ఉరిశిక్ష వేసినా తక్కువే.

**రాహుల్ ప్రధాని కావాలి..**

దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ త్యాగాలు చేశారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాల్సిన చారిత్రక అవసరం ఉంది. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞత తెలపాల్సిన అవసరమూ ఉంది. నాతో కలిసి రండి.. అండగా నిలవండి.. రాహుల్‌ను ప్రధానిని చేసేందుకు మొదటి అడుగు మిడ్జిల్ మండలం నుంచే పడాలి. నా వెంట మీరంతా ఉంటే 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం.

*** మిడ్జిల్‌ను దత్తత తీసుకోవాలని భట్టిని కోరుతున్నా**

2006 జులై 4 సువర్ణాక్షరాలతో చరిత్రను లిఖించిన రోజు. స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తే ఆశీర్వదించిన మీ నిర్ణయం గొప్పది. ఆనాడు మీరు నాటిన మొక్క ఈనాడు వృక్షమై ముఖ్యమంత్రిగా మీ ముందు ఉన్నా. 20 ఏళ్ల తర్వాత కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడం సంతోషం. నాటి గెలుపు మిడ్జిల్ మండల వాసులదే. ఈ మండల వాసులకు నా ప్రాణాలిచ్చినా తక్కువే. ఈ మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నది నా కోరిక. అందుకే దీన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను దత్తత తీసుకోవాలని కోరుతున్నా. ఆనాడు నాపై ఓటమి చెందిన రబ్బానీకి మంచి పదవి ఇవ్వాలని భట్టికి సూచిస్తున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

### శతాబ్దపు అతిపెద్ద ఇంధన

# సంక్షోభాన్ని అధిగమించాం

(మొదటిపేజీ తరువాయి)

లోని బలోత్రా జిల్లాలో ఒక భారీ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "నవ భారత సంకల్పం, కృషితో 21వ శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని మనం అధిగమించాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల్లో ఇంధన సరఫరాకు తీవ్ర విఘాతం ఏర్పడిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో సంక్షోభాన్ని ముందుగానే అంచనా వేసి, జాతీయ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు, దౌత్య సంబంధాల ద్వారా చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఇంధన సంక్షోభం తలెత్తిన సమయంలో వినియోగదారులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ రంగ చమురు సంస్థలు రూ. 75,000 కోట్లకు పైగా నష్టాలను భరించాయని, ప్రభుత్వం వారికి పూర్తి అండగా నిలిచిందని ప్రధాని వివరించారు. దౌత్యపరమైన చొరవతో, మనకు ఇంధనం అందించే దేశాల సంఖ్యను 25 నుంచి 40కి పెంచుకున్నామని, దీనివల్ల దేశంలో ఎక్కడా కొరత ఏర్పడకుండా చూడగలిగామని తెలిపారు. కొందరు ప్రతిపక్ష నేతలు ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రభుత్వం తెరవెనుక చేసిన కృషి చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఈ విజయం 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిదర్శనమని ఆయన కొనియాడారు.

# ముంబైని ముంచెత్తిన భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకుని శనివారం మధ్యాహ్నం నుంచి అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బీఎంసీ విజ్ఞప్తి చేసింది. కాగా, ఈ వారం ప్రారంభం నుంచే ముంబై నగరాన్ని వానలు ముంచెత్తుతున్నాయి. గత 24 గంటల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో గరిష్ఠంగా 100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ముంబైతో పాటు థానే, పాల్ఘర్, రాయగఢ్ జిల్లాల్లో జులై 4 నుంచి 6 వరకు ఈ రెడ్ అలర్ట్ అమల్లో ఉంటుందని ఐఎండీ స్పష్టం చేసింది. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తూ, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలోనే థానే జిల్లాతో పాటు కల్యాణ్ డోంబివిలి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యాసంస్థలకు కూడా సెలవు ప్రకటించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల ధాటికి ముంబైలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పాటు ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సబర్బన్ లోకల్ రైళ్ల రాకపోకలకు సైతం తీవ్ర అంతరాయం కలిగింది. అంధేరి ఈస్ట్ సబ్‌వే వంటి ప్రాంతాల్లో చేరిన వర్షపు నీటిని తొలగించేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన డీవాటరింగ్ పంపులను ఏర్పాటు చేసి చర్యలు చేపట్టారు.

# ఆస్ట్రేలియా వస్తే చంపేస్తాం... ప్రధాని మోదీకి బెదిరింపులు

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా పర్యటనకు కొద్ది రోజుల ముందు ఆన్‌లైన్‌లో హత్య బెదిరింపు రావడం కలకలం రేపింది. ఈ ఘటనపై ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు (ఏఎఫ్‌పీ) కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రధాని మోదీ పర్యటనను, ప్రవాస భారతీయులతో జరగనున్న భారీ కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ బెదిరింపు వెలువడింది. వివరాల్లోకి వెళితే, ప్రధాని మోదీ జులై 9న మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' అనే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమ ప్రచారంలో భాగంగా ఫేస్‌బుక్‌లో పెట్టిన ఒక పోస్ట్ కింద 'అబు ముస్తఫా' అనే ఖాతా నుంచి బెదిరింపు కామెంట్ వచ్చింది. "ఈవెంట్ సమయంలో స్టేడియం పైకప్పులు మూసి ఉంచడం మంచిది. లేదంటే, ఆయన తన చావు కోసమే ఆస్ట్రేలియాకు వస్తున్నట్లు అవుతుంది" అని ఆ కామెంట్‌లో పేర్కొన్నారు. ఈ విషయం జులై 3న ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసుల దృష్టికి వెళ్ళింది. వెంటనే రంగంలోకి దిగిన దర్యాప్తు అధికారులు, బెదిరింపు పోస్ట్ చేసిన ఖాతాకు సంబంధించిన ఐపీ అడ్రస్‌ను గుర్తించినట్లు సమాచారం. అయితే, దర్యాప్తు కొనసాగుతున్నందున ఈ విషయంపై పూర్తి వివరాలు వెల్లడించడానికి ఏఎఫ్‌పీ నిరాకరించింది. ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేసినట్లు ప్రకటించలేదు. ఆస్ట్రేలియా-భారత్ వార్షిక నాయకత్వ సదస్సు కోసం ప్రధాని మోదీ జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో రక్షణ, భద్రత, వాణిజ్యం వంటి కీలక అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ బెదిరింపు నేపథ్యంలో ఆస్ట్రేలియా భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ప్రధాని మోదీ పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, ఆయన పర్యటన షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు ఉండబోవని అధికారులు స్పష్టం చేశారు.

# పెరిగిన రద్దీ.. తప్పని నిరీక్షణ

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం నుంచి తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేసే ప్రక్రియలో జాప్యం నెలకొంది. ఈ బదిలీ పూర్తయ్యాకే కొత్త కోచ్‌ల కోసం ఆర్డర్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినప్పటికీ, కేంద్రం నుంచి వచ్చిన తాజా ఆదేశాలతో ప్రతిపాదన నిలిచిపోయింది. మెట్రో ప్రాజెక్టు విలువను మరోసారి అంచనా వేయాలని కేంద్రం ఆదేశించడంతో కోచ్‌ల కొనుగోలుతో పాటు ఇతర కీలక నిర్ణయాలు వాయిదా పడ్డాయి. ప్రస్తుతం ఎస్‌బీఐ క్యాప్స్ సంస్థ ఈ వాల్యుయేషన్ ప్రక్రియను నిర్వహిస్తోంది. ఇది పూర్తవడానికి సుమారు రెండు నెలల సమయం పట్టవచ్చని, పూర్తిస్థాయి బదిలీ ప్రక్రియ 2026 చివరి నాటికి కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఆ తర్వాతే బెంగళూరుకు చెందిన భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్‌కు కోచ్‌ల తయారీ కోసం ఆర్డర్ ఇవ్వడం సాధ్యమవుతుంది. ఆర్డర్ అందిన తర్వాత కోచ్‌ల తయారీ, సరఫరాకు కనీసం 15 నెలల సమయం పడుతుందని సదరు సంస్థ ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోలో ప్రతిరోజూ సుమారు 4.5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్, నాగోల్-రాయదుర్గం, ఎల్బీ నగర్-మియాపూర్ వంటి మార్గాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరుపుతున్నప్పటికీ, బదిలీ ప్రక్రియలోని సాంకేతిక అడ్డంకులు తొలగి కొత్త కోచ్‌లు అందుబాటులోకి వచ్చే వరకు ప్రయాణికులకు రద్దీ కష్టాలు తప్పేలా లేవు.

# తీవ్ర వేడికి భగభగమంటున్న అమెరికా..

అమెరికా తన 250వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాషింగ్టన్‌లో నిర్వహించాల్సిన సాంప్రదాయ స్వాతంత్ర్య దిన పరేడ్‌ను తీవ్ర వేడి కారణంగా రద్దు చేశారు. ఈ ఉదయం జరగాల్సిన ఈ పరేడ్ అత్యధిక ఉష్ణోగ్రత వల్ల రద్దు అయిందని నిర్వాహకులు ప్రకటించారు. జాతీయ వాతావరణ సంస్థ ప్రకారం, సుమారు 16 కోట్ల అమెరికన్లు తీవ్ర వేడి హెచ్చరికలు (ఎక్స్‌ట్రీమ్ హీట్ వార్నింగ్స్) ఎదుర్కొంటున్నారు. తూర్పు అమెరికాలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాషింగ్టన్‌లోని నేషనల్ మాల్‌లో జరిగే ఉత్సవాలు కూడా వేడి తీవ్రత కారణంగా మధ్యాహ్న భాగం రద్దు చేయాల్సి వచ్చింది. మరోవైపు, వేడిమికి తట్టుకోలేక అస్వస్థతకు గురైన ఒక యువతిని ఆసుపత్రికి తరలించారు. గ్రేట్ అమెరికన్ స్టేట్ ఫేర్ కార్యక్రమాన్ని కూడా తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. న్యూయార్క్‌లో హీట్ ఇండెక్స్ 105 ఫారెన్‌హీట్ (41 డిగ్రీల సెల్సియస్)కి చేరుకుంది. విద్యుత్ గ్రిడ్లపై భారీ ఒత్తిడి పడుతోంది. వేలాది మందికి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ఈ తీవ్ర వేడి అమెరికా స్వాతంత్ర్య దినోత్సవాలు, ఫిఫా వరల్డ్ కప్ మ్యాచ్‌లు, విద్యుత్ వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫిఫా ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో హైడ్రేషన్ బ్రేకులు తప్పనిసరి చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ వేడిని ఎదుర్కోవడానికి కూలింగ్ సెంటర్లు, స్విమ్మింగ్ పూల్స్ సమయం పొడిగించడం వంటి చర్యలు తీసుకుంటోంది. ఈ ఏడాది అమెరికా స్వాతంత్ర్యానికి 250 ఏళ్లు పూర్తవుతున్న విశేష సందర్భం కావడంతో భారీ ఉత్సవాలకు ప్రణాళిక రూపొందించారు. అయితే ప్రకృతి వైపరీత్యాలు ఆ ఉత్సవాలపై పెను ప్రభావం చూపాయి.

# కంప్యూటర్ సైన్స్‌కే తొలి ప్రాధాన్యం

హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్స్, ఐటీ ఆధారిత కోర్సులకు ఎక్కువ డిమాండ్ ఉంది. కొత్తగా ప్రవేశాలు కోరుకుంటున్న విద్యార్థులు కంప్యూటర్‌సైన్స్, అనుబంధ కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించిన తొలివిడత కౌన్సెలింగ్ మాక్‌సీట్ల కేటాయింపు వివరాలు శనివారం వెల్లడయ్యాయి. రాష్ట్రంలోని 175 కళాశాలల్లో కన్వీనర్ కోటాలో అన్ని బ్రాంచీల్లో కలిపి మొత్తం 88,053 సీట్లు అందుబాటులో ఉంటే..మాక్ కేటాయింపుల్లో 79,313 సీట్లు(90శాతం) కేటాయించినట్లు కన్వీనర్ ఎ.శ్రీదేవసేన తెలిపారు. ఇంజినీరింగ్‌లో 8,740 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. సీట్ల కోసం 8,740 మంది ఆప్షన్లు ఇచ్చినా సీటు లభించలేదని, ఈడబ్ల్యూఎస్ కోటాలో 6261మంది సీట్లు పొందారని పేర్కొన్నారు. మాక్‌సీట్ల కేటాయింపు తాత్కాలిక అంచనా మాత్రమే అని స్పష్టం చేశారు. విద్యార్థులు ఈనెల 5 నుంచి 7 వరకు తమ ఆప్షన్లు మార్చుకోవచ్చని, ఈ ఆప్షన్లకు అనుగుణంగా ఈ నెల 10లోగా తొలివిడత సీట్ల కేటాయింపులు జరుగుతాయన్నారు.

**మాక్ కేటాయింపులు ఇలా...**

కంప్యూటర్‌సైన్స్, అనుబంధ కోర్సులు: ఈ కేటగిరీలో మొత్తం 19 రకాల కోర్సులు ఉన్నాయి. వీటిలో మొత్తం 62,509 సీట్లు ఉంటే..మాక్ కేటాయింపుల్లో 58,052 సీట్లు(93శాతం) భర్తీ అయ్యాయి. ఇంకా 4457 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ సీట్ల భర్తీలో ఏఐ, సీఎంఈ, సీఎస్ఎన్, ఆర్ఏఐ, సీఎస్‌బీ, సీఎస్‌సీ, సీఎస్‌ఈ, సీఎస్‌వో, సీఎస్ఎం, సీఎస్‌డీ, ఏఐఎం, ఐఎన్ఎఫ్, ఏఐడీ, సీఐసీ కోర్సుల్లో 75 శాతానికిపైగా సీట్లు భర్తీ అయ్యాయి.. డేటాసైన్స్‌లో 66 సీట్లు ఉంటే.. 6 సీట్లు కేటాయించింది. 60 ఖాళీగా ఉన్నాయి. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్(సీఎస్ఈ) కోర్సులో మొత్తం 29,519 సీట్లకు 28,009 సీట్లు భర్తీ అయ్యాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన ఎనిమిది కోర్సుల్లో కలిపి 17,054 సీట్లు ఉంటే..మాక్‌సీట్లలో 14,469(85శాతం) కేటాయింపులు జరిగాయి. ఇంకా 2585 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ కోర్సులో మొత్తం 11,725 సీట్లుంటే, 10,453 సీట్లు భర్తీ అయ్యాయి. సివిల్, మెకానికల్, ఇతర అనుబంధ కోర్సులు మొత్తం పది విభాగాల్లో కలిపి 7455 సీట్లు ఉంటే, 5947 సీట్లు(80శాతం) భర్తీ అయ్యాయి. ఇంకా 1508 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇతర ఇంజినీరింగ్ విభాగంలో 11 కోర్సులు ఉన్నాయి. ఇందులో 1035 సీట్లు ఉంటే..845 సీట్లు (82శాతం) భర్తీ అయ్యాయి. కెమికల్, జియో ఇన్ఫర్మాటిక్స్, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీ, టెక్స్‌టైల్ టెక్నాలజీలో సీట్లన్నీ భర్తీ అయ్యాయి.

# వానకాలం వ్యవసాయ సాగుకు సన్నద్ధం కావాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : జిల్లాలోవానాకాలం వ్యవసాయ సాగుకు అధికార యంత్రంగం సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారంసంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, ప్రజారోగ్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు రిజిస్ట్రీ, త్రాగునీరు, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోవానాకాలం2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు రైతులను సమన్వయం చేసుకుంటూ సన్నద్ధం కావాలని తెలిపారు. లక్షల ఎకరాలలో సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, జిల్లా, డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సున్నిత ప్రాంతాలలో జ్వరాలపై ప్రత్యేక నిఘా చేపట్టి, ప్రతిరోజూ నివేదికలు పంపాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమం నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో శుభ్రత కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, పాఠశాలలు, వసతి గృహాలు, నిర్మాణ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టాలని, గత ఏడాదితో పోలిస్తే డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా కేసులు గణనీయంగా తగ్గినప్పటికీ, టైఫాయిడ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రులలో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర చికిత్స సౌకర్యాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆహార తయారీ నుంచి పంపిణీ వరకు పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, సాత్విక్, జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాధికారి బిక్షపతి , మిషన్ భగీరథ ఈ.ఈ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం

**: కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 81వ వర్ధంతి సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభి గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్, వైటీడీఏ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ఐడీఓసీ సిబ్బంది, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉద్యోగాల కోసం మెగా జాబ్ డ్రైవ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రముఖ ఐటీ సంస్థ హెచ్ సి ఎల్ టెక్నాలజీ లో ఉద్యోగ అవకాశాలను కల్పించడం కోసం హెచ్ సి ఎల్ టెక్నో బి మెగా జాబ్ డ్రైవ్‌ను ఈ నెల 6వ తేదీ (సోమవారం) నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వెంకన్న తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లిలోని **ప్రభుత్వ జూనియర్ కళాశాల (అంబేద్కర్ స్టేడియం రోడ్డు)**లో ఉదయం 11 గంటలకు ఈ ఉద్యోగ మేళా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ జాబ్ డ్రైవ్‌కు 2025, 2026 సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన సీఈసీ హెచ్ఈసి బైపిసి, వొకేషనల్ కంప్యూటర్స్ విద్యార్థులు హాజరుకావచ్చన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదివిన అభ్యర్థులు మొత్తం 75 శాతం మార్కులు సాధించి ఉండాలని అర్హతగా నిర్ణయించినట్లు వెల్లడించారు. అభ్యర్థులు పదో తరగతి పాస్ సర్టిఫికెట్ జిరాక్స్, ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ వెంట తీసుకురావాలని సూచించారు. ఉద్యోగ మేళాకు అర్హులైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వెంకన్న కోరారు. పూర్తి వివరాల కోసం 7569177071 లేదా 7981834205 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి:తపస్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తపస్ మెదక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మెరుగు నరేందర్, నాయిని సత్యనారాయణ ల ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు మెదక్ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులు మెరుగు నరేందర్ మాట్లాడుతూ ఎలక్షన్ కంటే ముందు కాంగ్రెస్ మేనిఫెస్టో లో పెట్టినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి అని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె కాలపు ఒక నెల వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, జిపిఎఫ్ పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు విడుదల చేయాలి అని,జీఓ 317 నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని, గురుకుల, కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, ప్రతి సంవత్సరం పదోన్నతులు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుంపల రవి,మోయగారి నవీన్, ప్రశాంత, రమేష్ లు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ఐక్యతతోనే సాయుధ పోరాటం విజయవంతం

**: రాజారెడ్డి**



జనగామ, ప్రజాస్ఫూర్తి : చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఐక్యతతోనే విజయవంతమైందని, నేటి పరిస్థితుల్లో కూడా కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ప్రజా సమస్యలపై పోరాడితే ప్రజలు స్వాగతిస్తారని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సీహెచ్. రాజారెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా శనివారం జనగామ పట్టణంలో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో రాజారెడ్డి మాట్లాడుతూ నాటి దోపిడి, పీడనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. కార్మిక-కర్షక వర్గాల ప్రయోజనాల కోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలు బలోపేతం కావాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు సొప్పరి సోమయ్య, మోటి శ్రీశైలం, చామకూర యాకూబ్, పుప్పాల ఐలయ్య, సుదర్శన్, పరశురాములు, ఆకుల అచ్యుత్, కె. శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన మహబూబాబాద్ రూరల్ పోలీసులు

*** ఏడుగురు నిందితుల అరెస్ట్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: ఓ వ్యక్తి హత్య కేసును మహబూబాబాద్ రూరల్ పోలీసులు చేదించారు. ఈ హత్యకు పాల్పడిన ఏడుగురు నింధితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగారం గ్రామానికి చెందిన పిట్టల యశోద, యాకయ్య (53) దంపతులు. అయితే దంపతులు ఇద్దరు చాలాకాలంగా కుటుంబ కలహాలు ఉన్నాయి. యాకయ్య పై అక్రమ సంబంధాల అనుమానంతో అతనిపై ద్వేషం పెంచుకుని ఎలాగైనా చంపాలని ఉదేశ్యంతో పిట్టల యశోద, అదే గ్రామానికి చెందిన గంగుల కృష్ణ @ కృష్ణయ్య, ఏ నీలకుర్తి మోహన్ రెడ్డి, తుమ్మిడి నర్సమ్మ తో కలిసి హత్యకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చింది.ఈ కుట్రలో భాగంగా మర్త కృష్ణమూర్తి ద్వారా గంగరబోయిన వెంకన్న, సుంచు శివ లను హత్య చేయడానికి నియమించగా, ఇతర నిందితులు కూడా కుట్రలో సహకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 30 జూన్ 2026 అర్ధరాత్రి నుండి 01 జూలై 2026 తెల్లవారుజామున నిందితులు సింగారం గ్రామంలోని మృతుడి ఇంటిలోకి ప్రవేశించి,ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న పిట్టల యాకయ్యపై ఇనుప రాడ్తో తలా పై దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో తేలింది.పోలీసులు సాంకేతిక ఆధారాలు,మొబైల్ ఫోన్ కాల్ డేటా, సీసీటీవీ వివరాలు, నిందితుల విచారణ ఆధారంగా మొత్తం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుండి ఒక ఇనుప రాడ్, 7 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు, బంగారు చైను ను స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్య కేసును వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన దర్యాప్తు బృందం మహబూబాబాద్ డీస్పీ ఎన్. తిరుపతి రావు, మహబూబాబాద్ రురల్ సీఐ ఎన్ అంజలి, రూరల్ ఎస్సైలు ఎస్ పి రాజు, కే.రవి కిరణ్, కురవి ఎస్సై బి. సతీష్, సిబ్బంది వెంకటరమణ, బాలరాజు,సురేష్, మెషిన్,ఆడెత్,మధు, లింగారావు,ఉమా, సూదరాని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అబినందించారు.

# పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి

**: సీ.ఎస్ సంజయ్ జాజు.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : పంట మార్పిడి విధానాలను ప్రోత్సహించడంతో పాటు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమావేశంలో పాల్గొన్నారు. సీ.ఎస్ మాట్లాడుతూ 202627 సంవత్సరానికి రాష్ట్రంలో 85 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. రైతులను పంట మార్పిడి విధానాలు, కూరగాయల సాగు, సూక్ష్మ సేద్య పద్ధతుల వైపు ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు యూరియా, డీ ఏపీ తోపాటు ఇతర ఎరువులు సమృద్ధి గా అందుబాటులో ఉండేలా చూడాలని, ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించిన సీ.ఎస్, ఈ ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం నమోదు తో దేశంలో మొదటి స్థానంలో ఉందని తె లిపారు. అలాగే వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందుబాటులో ఉంచడం, ఎరువుల అక్రమ రవాణా పై నిఘా బలోపేతం చేయడం, కాలానుగుణ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ, సీపీఓ చిన కోట్యా నాయక్, మిషన్ భగీరథ (ఇం ట్రా) ఈ.ఈ శ్రీకాంత్ తో పాటు ఇతర శా ఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుడు..
# చూపిన దారి భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది

*** యువజన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మి నాథ్**




జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : స్వామి వివేకానందుడు చూపిన దారి భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని యువ జన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మి నాథ్ అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా 281 డివిజన్ నందానగర్ లో గల అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల, గాంధీ నగర్ అంగన్ వాడీ విద్యార్థులకు పండ్లు,బిస్కెట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడి ఆశయాలను అమలుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, అంగన్వాడీ టీచర్లు లలిత, గ్యానేశ్వరి,నాగ లక్ష్మి,బాబూమియా, సభ్యులు తిమ్మయ్య, విజయ్, రామ్ చందర్, ఆనంద్, రమేష్, ప్రదీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటితే
# మన ఊరు పచ్చగా, మన దేశం సుభిక్షంగా ఉంటుంది

*** టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి. కోటి రెడ్డి**




జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటితే,మన ఊరు పచ్చగా, మన దేశం సుభిక్షంగా ఉంటుందని టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి. కోటి రెడ్డి అన్నారు. శనివారం వన మహోత్సవం కార్యక్రమం టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సత్యవాణి విద్యా నికేతన్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవిసుర లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవం అనేది మన పర్యావరణ పరిరక్షణకు ప్రజా ఉద్యమం. అంతేకాదు మన భవిష్యత్తుకు బంగారు బాటవుతుందన్నారు. మనకు ప్రాణవాయువును అందించే మొక్కలను నాటడమే మన కర్తవ్యమన్నారు. అదే విధంగా సత్యవాణి విద్యా నికేతన్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవిసుర ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. మనం మారితే, మన భవిష్యత్తు మారుతుందని సందేశాన్ని అందరికీ తెలియజేసే విధంగా ఈ వన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలోని పిల్లలందరికీ వారు అభినందలు తెలిపారు.

# టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన్నీరు శ్రీనివాస్

జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నగరంలోని అంబర్ పేటలోని అలీ కేఫ్ చౌరస్తాలోని పద్మావతి డీపీ రెడ్డి హాల్ (కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్) లో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్లు, మాజీ ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పరిస్థితి పరిణామాలపై చర్చించారు. అదే విధంగా జిల్లా కోర్టు, హైకోర్టులలో నడుస్తున్న కేసుల వివరాలు వాటి పరిస్థితిపై విశ్లేషించారు. దీంతో పాటు జిల్లాలలో సభ్యత్వ నమోదు, జిల్లాల మహాసభల నిర్వహణపై చర్చించారు. జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తన్నీరు శ్రీనివాసును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

*** అంచలంచలుగా ఎదిగిన తన్నీరు శ్రీనివాస్**

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కు చెందిన తన్నీరు శ్రీనివాస్ జర్నలిస్ట్ నాయకులుగా అంచలంచలుగా ఎదిగారు. ఫెడరేషన్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తన్నీరు శ్రీనివాసును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖలు హర్షం వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు జర్నలిస్టులో ఆకాంక్షించారు.



నిత్యం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పరితపించే శ్రీనివాస్ కు సముచిత స్థానం కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, నేషనల్, కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*** జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): చెక్ బౌన్స్ (ఎన్.ఐ. యాక్ట్) కేసుల్లో త్వరితగతిన రాజీ పరిష్కారాలు కల్పించేందుకు ఈ నెల జులై 18న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని బ్యాంకులు, చిట్ ఫండ్ సంస్థలు, న్యాయవాదులు, కక్షిదారులు సద్వినియోగం చేసుకొని ఎక్కువ సంఖ్యలో చెక్ బౌన్స్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం బ్యాంకు అధికారులు, చిట్ ఫండ్ కంపెనీల మేనేజర్లు, న్యాయవాదులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరగా, తక్కువ ఖర్చుతో, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. సమావేశంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, ప్రభుత్వ న్యాయవాది బోట్ల సుధాకర్, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ. రాములుతో పాటు న్యాయవాదులు ఎన్. విష్ణువర్ధన్, చిరంజీవి, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎఫ్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిద్ధార్థ విక్రమ్‌సింగ్

**– అటవీ పరిరక్షణకు చర్యలు చేపడతాం: డీఎఫ్ఓ**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్ఓ) గా సిద్ధార్థ విక్రమ్ సింగ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఆయన తన ఛాంబర్‌లో పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అటవీ శాఖాధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక విస్తరణ కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాన్ని కాపాడేందుకు చర్యలు చేపడతామన్నారు. వన్యప్రాణుల సంరక్షణ, అటవీ భూముల పరిరక్షణ, ప్లాంటేషన్, సిబ్బంది పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అటవీ ప్రాంతంలో ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ సంపద సంరక్షణకు అందరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎఫ్‌డీఓ మంజుల, పాల్వంచ వైల్డ్‌లైఫ్ ఎఫ్‌డీఓ భూక్య బాబు, ఎఫ్‌డీఓ కృష్ణప్రసాద్, ఇల్లందు ఎఫ్‌డీఓ కరుణాకర్‌చారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.ఎస్.ఎన్.మూర్తి, రేంజర్ శ్రీనివాసరావు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, ఎఫ్‌బీఓలు తదితరులు పాల్గొన్నారు.

# 30 వ వార్డులో ఇంటింటికి ఓటర్ ఫారంల పంపిణీ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్ ప్రక్రియలో భాగంగా 30వ వార్డులోని హోలీయ దాసరి బజార్, నందినగర్ కాలనీలలో స్థానిక తహసిల్దార్ తో కలిసి, 30వ వార్డ్ కౌన్సిలర్ గాడిపెల్లి లావణ్య, చరణ్,బి ఎల్ ఓలు తోట సుశీల,గుగ్గిళ్ల శారద,బిఎల్ఏ గాడిపెల్లి శ్యామ్ కుమార్, ఓటర్ ఫామ్స్ పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారి కొమ్మాలు, విజయ్, ముత్తయ్య, పూలమ్మ, రేణుక, సురేష్, అక్షిత్, శ్రీవల్లి, సుభద్ర, రేణుక, శ్రీరాములు, తదితరులు జరిగింది.

# సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ
# రఘునాథ్ పల్లి మండల అధ్యక్షుడిగా కుకుడాల కిరణ్ కుమార్ నియామకం

రఘునాథపల్లి, ప్రజాస్ఫూర్తి : సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రఘునాథ్ పల్లి మండల్ అధ్యక్షుడిగా కుకుడాల కిరణ్ ను జిల్లా కమిటీ నియమించింది.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ తో పాటు జనగామ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ పాషా నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ జావీద్ పాషా మాట్లాడుతూ,సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత,జవాబుదారీతనం తీసుకు రావడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు.ప్రజలకు చట్టంపై అవగాహన కల్పిస్తూ,వారి హక్కుల పరిరక్షణ కోసం సమర్థవంతంగా పనిచేసే నాయకత్వం అవసరమని,ఆ బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తారనే నమ్మకంతో కుకుడాల కిరణ్ ని అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించి కుకుడాల కిరణ్ కుమార్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జావీద్ ని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడం,ప్రతి గ్రామం వరకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించేలా కృషి చేస్తానని అన్నారు. కమిటీ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేస్తూ,సంస్థ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ నియామకం వెనుక సహకారం అందించిన జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు గోపాల్ దాస్ ఉపేందర్ తో



పాటు,జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి భరత్ కుమార్‌కు కుకుడాల కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.వారి సహకారం,మార్గదర్శకత్వంతో జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మండల అధ్యక్షుడిగా కుక్కుడాల కిరణ్ నియామకం పట్ల కమిటీ నాయకులు,సభ్యులు,సామాజిక కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఆయన నాయకత్వంలో జిల్లాలో సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో మరింత అవగాహన పెరిగి,ప్రజా సమస్యల పరిష్కారంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు నూతన జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేసి,విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## సర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

* **వార్డు ప్రజలను అప్రమత్తం చేస్తున్న వార్డ్ మెంబర్ వాడపల్లి జకరయ్య**



చుంచుపల్లి, ప్రజాస్ఫూర్తి : మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఆరవ వార్డు నందు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు పంపిణీ చేసిన ఫారాలను ఇంటింటికి తిరిగి పరిశీలిస్తూ వాటిని ఎలా నింపి బి ఎల్ ఓ లకు అందజేయాలని వారికి పలు సూచనలు చేస్తున్న విద్యానగర్ కాలనీ ఆరవ వార్డు మెంబర్ వాడపల్లి జకరయ్య. ఈ సందర్భంగా వార్డ్ మెంబర్ వాడపల్లి జకరయ్య మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని ఓటర్లు, స్థానికులు యజ్ఞంలా భావించి ప్రతి ఇంటింటికి తిరుగుతూ నమోదు,మార్పులు,చేర్పులు కార్యక్రమం చేపట్టాలని అన్నారు.గ్రామ బి.ఎల్.ఓ లతో ప్రభుత్వపరంగా చేపడుతున్న విధి విధానాల గూర్చి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ బోస్ బాబు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వేడుకలు : సీపీఐ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వేడుకలను భూపాలపల్లి పట్టణంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, నాయకులు గోలి లావణ్య, గంప శ్రావణి, ఉల్లేరావు బన్నీ, పీక రవి, పోతుగంటి స్వప్న, సుభద్ర, శ్రీలత, మట్టి నాగమణి, గణేష్, దొగ్గల చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి నల్గొండ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జయంతి కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తేలుకుట్ల చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేపాల భద్రాద్రి రాములు, నల్లగొండ శ్రీనివాస్, వనమా మనోహర్ సోమచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం కు కృతజ్ఞతలు : లకావత్



జనగామ,ప్రజాస్ఫూర్తి :రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ జనగామ బస్టాండ్ చౌరస్తా లో కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన చిత్ర ప టానికి పాలాభిషేకం నిర్వహించారు. జి ల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకా వత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ, రైతు భరోసా నిధుల విడుదలతో రైతులకు ఆర్థికంగా ఊరట లభిస్తుందని పేర్కొ న్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభు త్వం కట్టుబడి ఉందని,రైతులకు అండ గా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులు



నల్లగొండ ప్రజాస్ఫూర్తి :మలిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు దొడ్డి కొమరయ్య జయంతిని జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ రోడ్ లోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సుభాష్ యాదవ్, తదితరులు పూలమాలలు వేసి దొడ్డి కొమరయ్య చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో యాదవ సంఘం నాయకులు పిల్లి రామరాజు యాదవ్, లొడంగి గోవర్ధన్ యాదవ్, చీర పంకజ్ యాదవ్, ఎడ్ల శ్రీను యాదవ్, సోమన్న బోయిన సుధాకర్ యాదవ్, పర్వతాలు యాదవ్, తేలు అన్న రవి యాదవ్, మామిడి పద్మ లు ఉన్నారు.

## దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో
# ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలి

: **మోకు కనక రెడ్డి**



జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ప్రజలు, పార్టీ శ్రేణులు పోరాటాలు నిర్వహించాలని సిపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దొడ్డి కొము రయ్య 80వ వర్ధంతి సందర్భంగా పట్టణం లోని పార్టీ జిల్లా కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా ప్రజలు సాధించుకున్న భూములు, హక్కులను కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో స్వాధీనం చేసుకుని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజయేందర్, పుతుకునూరి ఉపేందర్, బాల్నే వెంకటమల్లయ్య, రమావత్ మిటియా నాయక్, పోతుకునూరి కనకాచారి, కొండ వరలక్ష్మి, సిద్ధిరాల ఉపేందర్, ఎండీ మున్నీర్, మల్లేష్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యాలతోనే మెరుగైన భవిష్యత్

: **ఎమ్మెల్యే జీఎస్సార్**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): నిరుద్యోగ యువతీ, యువకులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ నాలెడ్జ్ సెంటర్‌లో డ్రోన్ టెక్నీషియన్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత అందుబాటులో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో చేరి శిక్షణ పొందడం ద్వారా ఉపాధి అవకాశాలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డ్రోన్ టెక్నాలజీతో పాటు ఇతర ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను కూడా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, డీసీఓ, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, సంబంధిత అధికారులు, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# రేగొండలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకుడి దారుణ హత్య

* **మృతదేహం పక్కనే తల్వార్ లభ్యం**
* **వైన్ షాప్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తుల దాడి.. పాత కక్షలే కారణమా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు**





జయశంకర్ భూపాలపల్లి జిల్లా,(ప్రజా స్ఫూర్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకున్న దారుణ హత్య స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మండల కేంద్రంలోని వైన్ షాప్ సమీపంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన సంచలనంగా మారింది. మృతుడు రేగొండ మండలానికి చెందిన *జట్టి శ్రావణ్ (35)*గా పోలీసులు గుర్తించారు. శ్రావణ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శనివారం జరిగిన ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిని క్షుణ్ణంగా పరిశీలించి కీలక ఆధారాలను సేకరించారు. మృతదేహం సమీపంలో ఒక పెద్ద తల్వార్ లభించడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది. హత్యకు ఉపయోగించిన ఆయుధం ఇదేనా? లేక నిందితులు అక్కడే వదిలివెళ్లారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తల్వార్‌ను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపే ఏర్పాట్లు చేశారు. ఈ హత్యకు పాత కక్షలే కారణమా? లేక మరేదైనా వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో నేరం జరిగిందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ దారుణ ఘటనతో రేగొండ మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుముకోగా, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గుడుంబాపై పోలీసుల ఉక్కుపాదం

* **10 లీటర్ల గుడుంబా స్వాధీనం.. 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, (ప్రజా స్ఫూర్తి): అక్రమ గుడుంబా తయారీ, విక్రయాలపై భూపాలపల్లి జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా పలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మూరు గ్రామంలో పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన 100 లీటర్ల బెల్లం పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో గుడుంబా తయారీ లేదా విక్రయాలు



జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తా

* **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జెల రాజు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు అన్నారు. కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన ఆయన శనివారం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చేస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు. కేవలం యువకులను ప్రోత్సహించేది కాంగ్రెస్ పార్టీనేనని, ఈ నియామకంతో మరొకసారి అది రుజువైందని ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజి రెడ్డి, నామాపూర్ గ్రామ సర్పంచ్ మాదాస్ అనిల్, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తాళ్ల విజయ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి, రంజాని నరేష్, ఎన్ ఎస్ యూఐ నాయకుడు మీడిదొడ్డి భాను కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోవర్ధన్ నాయక్, వెంకటరావుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ వంశీ గౌడ్ పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

* **అదనపు కలెక్టర్ నగేష్**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా : తొలి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిపిఓ యాదయ్య,గిరిజన సంక్షేమ అధికారి నీలిమ డీఈఓ రాజు బీసీ సంక్షేమ అధికారులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వై ఆర్పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ల పంపిణీ



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి :వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం వివిధ తరగతులలో ప్రతిభ గల పేద విద్యార్థులు 41 మందికి సుమారు 12 లక్షల రూపాయల విలువగల స్కాలర్షిప్లను వైఆర్పి ఫౌండేషన్ చైర్మన్ రవి ప్రసాద్ స్థానిక వైఆర్పి ఫౌండేషన్ కార్యాలయంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ మాట్లాడుతూ స్కాలర్షిప్లను ఉపయోగించుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.విద్యార్థులు మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత సమాజానికి తోటి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని చేసిన మేలును మరవద్దని చదువుతోపాటు సంస్కారం కూడా నేర్చుకోవాలన్నారు. వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నుండి పేద ప్రతిభగల విద్యార్థులకు స్కాలర్షిప్లాందిస్తున్నామని ప్రతి సంవత్సరం మట్టి వినాయకుని పంపిణీ చేస్తున్నామని ఈ సేవా కార్యక్రమాలు ఇలానే కొనసాగుతాయి అన్నారు ఈ సంవత్సరం సుమారు 80 లక్షల రూపాయల స్కాలర్షిప్లను 100కు పైగావిద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. ఎంత ఎదిగినా కూడా కుల మత వర్గ బేధాలు లేకుండా ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ పి ఫౌండేషన్ నల్గొండ జిల్లా ఇన్చార్జ్ యామా దయాకర్, నిర్వాహకులు 48వ డివిజన్ కార్పొరేటరయామ కవిత దయాకర్ వై ఆర్ పి ఫౌండేషన్ చైర్మన్ రవి ప్రసాద్ డైరెక్టర్ శరత్చంద్ర మిత్రులు రాఘవాచారి రవీంద్ర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలి

*** అదనపు జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అర్వపల్లి కృష్ణతేజ్**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : పోక్సో చట్టంలోని వివిధ అంశాలపై విద్యార్థి నులు అవగాహన కలిగి ఉండాలని అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అర్వపల్లి కృష్ణతేజ్ పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో గల ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయమూర్తి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఫోక్సో కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ బాలబాలికల్లో ఫోక్సో చట్టంపై అవగాహన కొరవడింది అని అన్నారు. విద్యార్థినిలు తమ దృష్టిని కేవలం చదువు, క్రీడలు, సృజనాత్మక నైపుణ్యాల పైన కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. సోషల్ మీడియాకు బానిసలు కాకుండా, కేవలం సమాచార సేకరణకు మాత్రమే పరిమితం చేసుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తును అందుకోగలరని హితవు పలికారు. ర్యాగింగ్ అనేది విద్యార్థుల జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసే ఒక సామాజిక మహమ్మారి. ర్యాగింగ్‌కు పాల్పడే సీనియర్ విద్యార్థులు జైలుకు వెళ్లడం లేదా కాలేజీల నుండి సస్పెండ్ కావడం వల్ల వారి భవిష్యత్తు కూడా నాశనమవుతుందన్నారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 22 ప్రకారం, ఎవరైనా




కావాలని ఒక వ్యక్తిని అవమానించడానికి లేదా కక్ష సాధించడానికి అబద్ధపు ఫిర్యాదు ఇస్తే, సదరు ఫిర్యాదుదారునికి 6 నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ పి.రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కోటేశ్వరి, బోధన సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పండరి పూర్ పాదయాత్రకు వెళ్లే భక్తులకు సన్మానించిన ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా భైంసా నుండి పండరిపూర్ పాద యాత్రకు వెళ్లే భక్తులకు శనివారం భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఘనంగా స్వాగతం పలికారు. భక్తులకు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సన్మానించి శాలువా తో సత్కరించి పాదయాత్ర ప్రారంభించారు. మహారాష్ట్ర సంప్రదాయం ప్రకారం అనవాయితీ గా నియమ నిష్టలతో వెళ్లడంతో భక్తితో పాటు ఐక్యత భావం, పెంపొందుతుందన్నారు..ఆషాడ ఏకాదశి సందర్భంగా ఈ యాత్ర లో లక్షలాది భక్తులు పాల్గొనడం దేశం లోనే ప్రత్యేకమన్నారు.దిండి పాదయాత్ర భక్తి, క్రమ శిక్షణ, సేవా,సామరస్యత ఆచరించే ఆధ్యాత్మిక సంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆరు మండలాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని మరో ఆరు మండలాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. లింగాల ఘణపురం మండల అధ్యక్షులుగా సాధం విజయ మనోహర్, రఘునాథ్ పల్లి మండల అధ్యక్షులుగా గాదె మహేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులుగా జులుకుంట్ల శిరీష్ కుమార్, జఫర్‌గడ్ మండల అధ్యక్షులుగా నూకల ఐలయ్య, చిల్పూర్ మండల అధ్యక్షులుగా చిర్ర నాగరాజు, స్టేషన్ ఘనపూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అంబటి కిషన్ రాజును నియమించారు ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహే ష్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వుల ప్రతిని విడుదల చేశారు. కొత్తగా నియ మితులైన మండల అధ్యక్షులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందన లు తెలిపారు.

## మంజీరా నది పై వంతెన నిర్మాణానికి రూ.22.50 కోట్ల మంజూరు

*** ధర్మారెడ్డి–ముద్దాపూర్ మార్గానికి భారీ ఊరట**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: మెదక్ నియోజకవర్గంలోని ధర్మారెడ్డి నుంచి ముద్దాపూర్ వరకు వెంకంపల్లి మీదుగా పాపన్నపేట వైపు మంజీరా నదిపై హై లెవల్ బ్రిడ్జి (హెచ్ఎల్బి) తో పాటు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.22.50 కోట్ల నిధులను మంజూరు చేసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా వరదల సమయంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాపన్నపేట, ముద్దాపూర్ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఈ వంతెన నిర్మాణంతో పాపన్నపేట, ముద్దాపూర్‌తో పాటు పది గ్రామాలకు పైగా ప్రజలకు అన్ని కాలాల్లో సులభ రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

## కన్ సాన్ పల్లిలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి..



అందోలు, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల కాపరుల సంఘం డైరెక్టర్ భూమయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం అందోలు మండలంలోని కన్ సాన్ పల్లి లో దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలను గ్రామ అధ్యక్షుడు యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు గడ్డమీద విట్టల్, ఉపాధ్యక్షులు భూమయ్య,ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్, కోశాధికారి కడేం శ్రీనివాస్ మరియు సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కురుమ సంఘం యూత్ అధ్యక్షులు రమేష్ కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, కడెం గోపాల్ వివిధ గ్రామాల అధ్యక్షులు, సభ్యులు, కంసాన్పల్లి కురుమ సంఘం కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

## రూ.40 లక్షలతో నూతన గోదాం నిర్మాణ సీసీ రోడ్డు ప్రొసీడింగ్ కాపీలు అందజేత



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామంలో సుమారు రూ.30 లక్షలతో గోదాం నిర్మాణం, రూ.10 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణం ప్రొసీడింగ్ కాపీలను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, పుష్పూరు గ్రామ సర్పంచ్ సంగేమ్ నరసయ్య అందజేశారు. నిధులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకీ,మాజీ శాసనసభ్యులు గాడ్డి గారివితల్ రెడ్డికీ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ సంగేమ్ నరసయ్య,ఈ కార్యక్రమంలో హల్ద సర్పంచ్ దేవేందర్,రాజుర సర్పంచ్ అగ్గు మారుతి,ఏ ఎం సి డైరెక్టర్ అరుణ్ ఉన్నారు.

## బల్క్ భూముల సర్వే నివేదికలు వెంటనే సమర్పించాలి

**: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో సర్వే పూర్తయిన బల్క్ భూములకు సంబంధించిన సమగ్ర నివేదికలను తక్షణమే సిద్ధం చేసి అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో భూపాలపల్లి నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో బల్క్ భూములు, సర్వే, సాదా బైనామా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయిన భూములపై పూర్తి వివరాలతో నివేదికలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని సూచించారు. వాటిని తదుపరి చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం లేకుండా వేగంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ఇప్పటివరకు ఇంటింటికీ 98 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని వెల్లడించారు. అలాగే ఆన్‌లైన్ ప్రక్రియ 9 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా అదే వేగంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, భూపాలపల్లి డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ రాష్ట్ర బృందం

*** శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల సందర్శన**



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి అధికారుల బృందం శనివారం పాఠశాలను సందర్శించింది.ఈ సందర్భంగా రాష్ట్ర బృందంలోని ఎస్ఈ బాల ప్రసాద్, డిప్యూటీ ఈఈ శివకుమార్, ఎంఈఓ ఎస్ భాస్కర్, ఏఈ అమరేందర్ రెడ్డితో పాటు సాంకేతిక సిబ్బంది పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాల విస్తీర్ణం, తరగతి గదులు, సైన్స్ కంప్యూటర్ ల్యాబ్‌లు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, ఇతర మౌలిక సదుపాయాల వివరాలను అధికారులు పరిశీలించి, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

*** జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఏపీఎంలతో కలెక్టర్ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోని ముఖ్య అంశాలను అధికారులకు వివరించారు. ఈ వానాకాలంలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయం, త్రాగునీరు, విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అంశాల్లో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. వీబీజీ రాంజీ పథకం కింద ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. పెంచిన పనిదినాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ, ఇంకుడు గుంటల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పొదుపు సంఘాల రుణాల బకాయిలను సకాలంలో వసూలు చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, జెడ్పీ సీఈవో శిరీష, డిపిఓ యాదగిరి, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, డీఈఓ అశోక్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు

## బస్తి దవాఖానలో కాంట్రాక్ట్ పద్ధతిలో మెడికల్ ఆఫీసర్ పోస్టునకు దరఖాస్తులు ఆహ్వానం

*** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం పరిధిలో మహబూబాబాద్ బస్తి దవాఖాన లో కాంట్రాక్ట్ పద్ధతిలో మెడికల్ ఆఫీసర్ ఒక (01) ఖాళీ పోస్టును భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎంబిబిఎస్ డిగ్రీ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ అర్హత కలిగి ఉండాలని దరఖాస్తు నమూనా, మార్గదర్శకాలను జిల్లా అధికారిక వెబ్సైట్ www.mahabubabad.telangana.gov.in నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చునని పూర్తిగా నింపిన దరఖాస్తును అవసరమైన ధృవపత్రాల ప్రతులతో తేది.0607 2026 నుండి 09072026 వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కార్యాలయ పని దినాలలో కలెక్టరేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, మహబూబాబాద్ లో సమర్పించవలెనని తెలిపారు. దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని ధృవపత్రాల ప్రతులను తప్పనిసరిగా జతచేయాలని. డిమాండ్ డ్రాఫ్ట్ ఓసీలు అభ్యర్థులు 500/ అభ్యర్థులు 300/ బిసి, ఎస్సీ,ఎస్టీలు దరఖాస్తుతో పాటు తప్పనిసరిగా సమర్పించవలెనని దరఖాస్తుల స్వీకరణ సమయం అనంతరం సమర్పించే ధృవపత్రాలు పరిగణనలోకి తీసుకోబడవని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సిరిపురం వాగుపై వాహనం బోల్తా అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి : సిరిపురం ఈర్రన్న వాగు వద్ద వాహనం బోల్తా పడగా ప్రయాణికులు గాయాలతో బయటపడ్డారు. వంతెనకు రక్షణ గోడలు లేకపోవడం, రోడ్డు దుస్థితి, హెచ్చరిక బోర్డుల కొరతే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపించారు. వెంటనే రైలింగ్స్ నిర్మించి, రోడ్డు మరమ్మతులు, లైటింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమురయ్య

*** సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్**



రఘునాథపల్లి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత నైజాం తూటాలకు నేలరాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు.శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఉన్న స్థానిక సిపిఎం ఆఫీసులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80 వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య కాసాని పుల్లయ్య సాగ యాదగిరి ఇంజ వెంకటస్వామి నామాల యాదగిరి కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఇప్పుడున్న జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం,కడివెంటి గ్రామంలో దొడ్డి కొమురయ్య జన్మించారన్నారు. వెట్టిచాకిరికి దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట సేనాని ఆరుట్ల రామచంద్రారెడ్డి కడ వెండి వెళ్లి ఆంధ్ర మహాసభ సందేశాన్ని ప్రజలకు వినిపించారన్నారు. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేబి శంకర్, నలంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గట్ల శ్రీపాల్ రెడ్డి,బుర్ర గోవర్ధన్, లెక్చరర్ నరేష్,కావ్య, మైమున తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసు ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు

* **ప్రధాన నిందితుడు అరెస్ట్..**
* **14 తులాల బంగారం, ఐఫోన్-17 ఎయిర్ స్వాధీనం**



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ : షాద్‌నగర్ పరిధిలో ఇటీవల జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించి ప్రధాన నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు 14 తులాల బంగారు ఆభరణాలు మరియు ఐఫోన్ 17 ఎయిర్ మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం.. జూన్ 22 రాత్రి సాయిబాలాజీ టౌన్‌షిప్‌లోని యెన్నం వీరేందర్ రెడ్డి ఇంటి తాళాలు పగులగొట్టి దుండగులు 18 తులాల బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు మొహమ్మద్ సోహెల్ ఖురేషి (26)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. దొంగిలించిన ఆస్తిని ఇద్దరు నిందితులు పంచుకున్నట్లు, తన వాటాగా వచ్చిన రెండు బంగారు ఉంగరాలను విక్రయించి వచ్చిన డబ్బులో రూ.76 వేలతో హైదరాబాద్ కోటి జగదీష్ మార్కెట్‌లో ఐఫోన్ 17 ఎయిర్ కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. నిందితుడి వద్ద నుంచి మూడు తులాల బంగారు గొలుసు, మూడు బంగారు నెక్లెస్‌లు (8.5 తులాలు), ఐదు జతల బంగారు చెవిపోగులు (2.5 తులాలు), ఐఫోన్17 ఎయిర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. జూలై 4న బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వస్తుండగా షాద్‌నగర్ క్రైమ్ టీం, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన ఎస్ఐలు ఆర్. శ్రీకాంత్ నాయక్, శివరెడ్డి, షాద్‌నగర్ క్రైమ్ టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ రవీంద్ర నాయక్, కానిస్టేబుళ్లు కరుణాకర్, సంతోష్, జాకీర్, మోహన్ లాల్, రాజు, రఫీతో పాటు సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసు సిబ్బంది ప్రవీణ్, రాజుల సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. వారి ప్రతిభను గుర్తించి తగిన రివార్డులు అందజేయనున్నట్లు డీసీపీ వెల్లడించారు.

## మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ స్కీమ్ కింద ఉచిత పత్తి విత్తనాల పంపిణీ



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వలిగొండ మండల రైతు వేదికలో శనివారం మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ స్కీమ్ కింద పత్తి సాగు రైతులకు ఉచిత పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సుమారు రెండు వందల ఇరవై ఐదు ఎకరాల్లో డెమో ప్లాట్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన పత్తి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రీయ విధానంలో పత్తి సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి, నర్సయ్యగూడెం గ్రామ సర్పంచ్ పసాల జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

* **బాధితులకు సత్వర న్యాయం అందించాలి: ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలోని సైబర్ సెక్యూరిటీ వింగ్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల నమోదు విధానం, విచారణ పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, బాధితులకు అందిస్తున్న సేవలు, సైబర్ నేరాల నివారణకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి అందిన ప్రతి సైబర్ ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ సైబర్ నేరాలను అరికట్టేందుకు మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల్లో సైబర్ నేరాలపై నిరంతరం అవగాహన కల్పిస్తూ, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్టు వంటి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.సైబర్ నేరాల నియంత్రణలో వేగవంతమైన స్పందనతో పాటు ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా మోసాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

## చాకలి ఎస్సీ సాధన మహాసభ కరపత్రం ఆవిష్కరణ



వలిగొండ, ప్రజాస్ఫూర్తి: జులై 06న హైదరాబాదులోని బైరమల్ గూడా కేకే గార్డెన్స్ లో జరగనున్న చాకలి ఎస్సీ సాధన సమితి 9వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి రజక కులస్తులకు పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఎస్సీ సాధన సమితి 9వ వార్షికోత్సవ మహాసభ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సట్టు నాగయ్య, నాయకులు అమనగంటి మల్లేశం, బాలరాజు, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులపై సమాచార కమిషన్ ఆగ్రహం

– **పూర్తి సమాచారం ఉచితంగా ఇవ్వాలని ఆదేశం**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సమాచార హక్కు చట్టం అమలులో సింగరేణి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదార్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ ఇన్‌చార్జి బోడికల ప్రేమ్ దయాళ్ దాఖలు చేసిన 11 అప్పీళ్లపై కమిషన్ హాల్-2లో విచారణ చేపట్టింది. కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా సంబంధంలేని చట్ట నిబంధనలను చూపుతూ అధికారులు వ్యవహరించడంపై కమిషన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. పూర్తి సమాచారాన్ని ఉచితంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. విచారణ అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాసరావును ప్రేమ్ దయాళ్ కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఏర్పడి దశాబ్దం గడిచినా ప్రభుత్వ వెబ్‌సైట్లలో ఆర్టీఐ దరఖాస్తుల నమూనాల్లో ఇప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చిరునామాలే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలువురు అధికారులు ఆర్టీఐ దరఖాస్తులకు పూర్తి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా సింగరేణి సంస్థలో ప్రతి దరఖాస్తుకూ యాంత్రికంగా సెక్షన్ 8(1)(జె)ను వర్తింపజేస్తూ సమాచారాన్ని నిరాకరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమాచార అధికారులు (పీఐఓలు), మొదటి అప్పిలేట్ అధికారులకు ఆర్టీఐ చట్టంపై క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలని, చట్టంలోని సెక్షన్-4 ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని అన్ని ప్రభుత్వ శాఖలు తమ వెబ్‌సైట్లలో ఎప్పటికప్పుడు నవీకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 30 రోజుల గడువులోగా సమాచారం ఇవ్వని లేదా చట్టాన్ని ఉల్లంఘించే అధికారులపై చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయిలో ఆర్టీఐపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి

* **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని ఆయన అడుగుజాడలలో పనిచేసే అవకాశం లభించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా

* **జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. శనివారం రంగా 79వ. జయంతి వేడుకలను శ్రీరాం నగర్ బిసి కాలనీలో ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో టీఆరెస్ జిల్లా నాయకులు వేల్పుల లక్ష్మణ్ పటేల్, వేల్పుల శోభన్ బాబూ పటేల్, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రెటరీ వీరమళ్ళ ప్రేమ్ రాయుడు పటేల్, కోరే ప్రసాద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పై ఎలాంటి పోరాటానికైనా సిద్ధం

* **షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ : పచ్చని పంటలు పండి నేలమీద చెత్తాచెదారాలు నింపుతారా.. ప్రశాంతంగా ఉన్న పల్లె సీమలను రోగాల బారిన పాడేస్తారా.. మీరు దండం పెట్టమంటే పెడతాం.. దరఖాస్తు చేయమంటే చేస్తాం.. డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వెంటనే విరమించుకోండి.. లేదంటే ఎలాంటి పోరాటానికైనా సిద్ధం.. న్యాయస్థానం తలుపు తట్టి చేస్తాం యుద్ధం.. అంటూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం షాద్ నగర్ నియోజక వర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ డంపు యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో పారిశ్రామికంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వ హయాంలోని ఇక్కడ రైతుల నుంచి భూములు సేకరించడం జరిగిందన్నారు. ఇక్కడ పరిశ్రమలతో పాటు టమాటా సాగుపై రైతులకు అవగాహన కల్పించే కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నది సంకల్పం అని వెల్లడించారు. ఇందుకు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ను కూడా తాను కలిశానని తెలిపారు. ఆయన కూడా అంగీకరించినప్పటికీ తర్వాత తమ ప్రభుత్వం పడిపోవడం వల్ల కార్యాచరణ ముందుకు సాగలేదని అన్నారు. గాంధీయ మార్గంలో తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే న్యాయస్థానం తలుపు తడుతామని తెలిపారు.

## మైనారిటీ గురుకులంలో అడ్మిషన్ల కోసం ప్రచారం



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలోని దుబ్బాక మైనారిటీ గురుకులంలో అడ్మిషన్ల కోసం పాఠశాల సిబ్బంది శనివారం ప్రచారం నిర్వహించారు. శనివారం గురుకుల సిబ్బంది ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు నామాపూర్, ఆవునూరు చుట్టుపక్కల గ్రామాలలో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగించారు. ఈ సందర్భంగా గురుకుల సిబ్బంది మాట్లాడుతూ కళాశాల ప్రత్యేకతలను వివరిస్తూ ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం 75 శాతం, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, జైనులు, సిక్కులు, బుద్ధిస్ట్ విద్యార్థుల కోసం 25 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. 5 వ తరగతి, ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ సీట్లతో పాటు 6, 7, 8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు, గురుకుల సిబ్బంది షాదుల్ పిడి, మనోజ్ గౌడ్ పాల్గొన్నారు. మరింత సమాచారం కోసం 73311 70826, 98855 95256, 96525 95640 నెంబర్లను సంప్రదించాలని గురుకుల సిబ్బంది వివరించారు.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాల నూతన భవనం ప్రారంభం

* **రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన 'ఈ ఎల్ వీ భాస్కర్ ఫౌండేషన్'**
* **హామీని నిలబెట్టుకున్న ఫౌండేషన్ చైర్మన్ డా. ఈ.ఎల్.వి. భాస్కర్**





సంస్థాన్ నారాయణపురం, ప్రజాస్ఫూర్తి: సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో ఈ ఎల్ వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని శనివారం ఆ ఫౌండేషన్ చైర్మన్ డా. ఈ.ఎల్.వి. భాస్కర్ ఘనంగా ప్రారంభించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార సమయంలో అల్లందేవిచెర్వు గ్రామాన్ని సందర్శించిన డా. ఈ.ఎల్.వి. భాస్కర్‌కు, పాఠశాల ఒకే గదిలో కొనసాగుతోందని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ వివరించారు. దీనికి స్పందించిన భాస్కర్, సౌజన్య రాజు గౌడ్ సర్పంచ్‌గా ఎన్నికైతే నూతన భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆమె ఎన్నికైన వెంటనే శంకుస్థాపన చేసి, కేవలం ఆరు నెలల వ్యవధిలోనే నాలుగు తరగతి గదులతో కూడిన ఆధునిక భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం భాస్కర్, సర్పంచ్ సౌజన్య రాజు గౌడ్, మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు కనక శీను, చైర్మన్ సుర్వి అలివేలు నగేష్ గౌడ్, ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్, వార్డు సభ్యులు కలిసి నాలుగు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం అందరి బాధ్యత అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ప్రతి నెల జరిగే ఉపాధ్యాయతల్లిదండ్రుల సమావేశాలకు హాజరుకావాలని కోరారు. భవిష్యత్తులో విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బూడిద నందా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస రావును శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి జిల్లా పర్యటన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవ్యవస్థకు చెందిన న్యాయాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు మసూద్,కళ్యాణ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

* **ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : కొత్తగూడెం పట్టడానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ మసూద్ భౌతిక దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసూద్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. అనంతరం రామవరం నాగయ్య గడ్డ వాస్తవ్యులు కాంగ్రెస్ యువ నాయకుడు కళ్యాణ్ అకస్మాత్తుగా మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి స్వగృహం వెళ్లి కళ్యాణ్ భౌతిక దేహాన్ని పై పూలమాలవేసి ఘన నివాళి అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అప్పుల పాలవద్దు.. నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వండి

* **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ పీడీ, కుభీర్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, భైంసా : రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ.5 లక్షల నిధులతోనే ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని, అదనపు అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు తెచ్చుకోవద్దని హౌసింగ్ పీడీ, కుభీర్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. శనివారం కుభీర్ మండలంలోని పార్డి (బి), చాత, డోడర్నా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాల నాణ్యత, పురోగతిపై ఆరా తీసి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్డి (బి) గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు షేక్ గఫూర్ ఉద్దీన్ సీనియర్ జర్నలిస్ట్ నివాసాన్ని సందర్శించిన శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వం అందిస్తున్న నిధులతో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నందుకు ఆయనను అభినందించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకుని, అనవసరంగా అధిక ఖర్చులు చేసి అప్పుల పాలుకాకుండా ఇతర లబ్ధిదారులు కూడా ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ గృహ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకుని నాణ్యమైన ఇంటిని నిర్మించుకోవాలని, అవసరానికి మించి ఖర్చు చేయవద్దని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం పార్డి (బి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పరిశీలించారు.బీఎల్ఓలను వివరాలు అడిగి తెలుసుకుని, గ్రామంలోని ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.తదుపరి చాత ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం డోడర్నా ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ, లేదీ స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి విద్యా ప్రమాణాలు, పరిశుభ్రత, నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, స్థానిక సర్పంచులు ప్రవీణ్ కుమార్, రజిత, దేవేందర్, బిక్కులాల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కొణిజేటి రోశయ్య 93 వ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. అందులో జిల్లాకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. ఎంపికైన ప్రతి విద్యార్థికి రూ.5,000 విలువైన చెక్కు ను అందజేయడంతో పాటు శాలువా కప్పి, జ్ఞాపికతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా జిల్లాకు చెందిన విద్యార్థులకు ఇలాంటి విద్యా ప్రోత్సాహక అవకాశాలు మరిన్ని లభించాలని ఆకాంక్షించారు. స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులు ఆనందోత్సాహాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పటేల్ రమేష్ రెడ్డి ని కలిసిన వెలుగు వెంకన్న



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ విస్తరణ కు కృషి చేయాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేవిధంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వెలుగు వెంకన్న శనివారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి, వెలుగు వెంకన్నను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రమణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నేరెళ్ళ మధు, మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లల రమేష్ నాయుడు, పలగాని కృష్ణ, మేగ్య తండా సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాల్దాసు దేవేందర్,చిలుముల గోపాల్ రెడ్డి,యాట ఉపేందర్, పానుగంటి మల్లారెడ్డి, ధరవత్ ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లా యువత కు ప్రభుత్వ & ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ఐటీఐ), ఏటీసీలో 2026 -27 విద్యా సంవత్సరానికి మొదటి విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రభుత్వ ఐటీఐ ఆలేరు ప్రిన్సిపాల్,కన్వీనర్ ఎస్. వి.వి.సత్యనారాయణ తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు జూలై 10, 2026 చివరి తేదీ గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఐటీఐ లో సోలార్ టెక్నీషియన్, ఐఓటీ స్మార్ట్ సిటీ,ఎలక్ట్రీషియన్,ఫిట్టర్, వెల్డర్, కోపా వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అలాగే ఏటీసీలో సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ (FEM), మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ & డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ & ఆటోమేషన్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, కుల ధృవీకరణ పత్రం, బోనోఫైడ్, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యా ధ్రువపత్రాలు తదితర ఒరిజినల్ సర్టిఫికెట్లను సిద్ధంగా ఉంచుకుని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రవేశాలు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించబడతాయని,దరఖాస్తులు https://iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9110523925,9885894440 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## విఠల్–రుక్మిణి ఆలయానికి కాలినడక పాదయాత్రలో పాల్గొన్న ప్రజా ట్రస్ట్ చైర్మన్



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా భైంసా మండలం, చుట్టుపక్కల గ్రామాల నుండి మహారాష్ట్రలోని అత్యంత ఆరాధ్య దైవాలైన విఠల్-రుక్మిణి స్వామివారి దర్శనం కోసం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కాలినడక పాదయాత్రలో ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న భక్తులతో కలిసి విఠల్-రుక్మిణి స్వామివారిని స్మరించుకుంటూ,బాజా, భజనలతో,భక్తి భావంతో నడిచారు.అలాగే యాత్రలో పాల్గొన్న ప్రతి భక్తునికి స్వామివారి ఆశీస్సులు లభించాలని,కాలినడక వెళ్తున్న ప్రతి భక్తునికి ఎటువంటి ఆటంకాలు రాకూడదని పాద యాత్ర విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.అయినతో పాటు మాజీ ఎంపీపీ ముధోల్ సుభాష్ జాదవ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో జరుగుతున్న రహదారులు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

: **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**




ప్రజాస్ఫూర్తి, ఖమ్మంజిల్లా : జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మిటింగ్ హాల్ లో ఆర్&బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు.పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ-వల్లభి ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్‌మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు.బోనకల్-ఆలపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్‌కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి, అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

## భాష్యం వి.వి.ఎన్ స్కూల్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే




కూకట్‌పల్లి, ప్రజాస్ఫూర్తి : శేరిలింగంపల్లి నియోజకవర్గం వి.వి. నగర్‌లోని భాష్యం వి.వి.ఎన్ స్కూల్‌లో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగా చేరిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గానాలు, స్కిట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సీఈఓ చైతన్య, జెడ్ఈఓ శిరీష, ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొని విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొత్త విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా నిర్వహించిన ఈ వేడుకలు కొత్త విద్యా సంవత్సరానికి శుభారంభంగా నిలిచాయి.

## ట్రాన్స్ జెండర్ల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది

* **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,(ప్రజా స్ఫూర్తి): ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. మహిళా, శిశు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈఆర్ఎస్ పథకం కింద ఎంపికైన ఒక ట్రాన్స్‌జెండర్‌కు రూ.75 వేల ఆర్థిక సహాయ చెక్కును కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని లబ్ధిదారునికి సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ట్రాన్స్‌జెండర్ల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్జెండర్లు గౌరవప్రదమైన జీవనం గడపడంతో పాటు స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రోత్సాహం అందిస్తోందని చెప్పారు. ఈ ఆర్థిక సహాయాన్ని వ్యాపారాలు లేదా ఇతర ఉపాధి అవకాశాల కోసం వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.జిల్లాలోని అర్హులైన ట్రాన్స్‌జెండర్లందరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని, సకాలంలో దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొని లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొమురయ్య త్యాగాలను స్మరించిన కురుమ సంఘం



జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా శనివారం కళ్లెం కమాన్ వద్ద ఆయన విగ్రహానికి పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు బాల్దే మల్లేశం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి, నివాళులర్పించి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, వైటీడీఏ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు సేవిల్లి సంపత్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కంచరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, కౌన్సిలర్ దేవర రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు దామెర మల్లికాంబ, పెర్నె స్వరూప, కోపా అధ్యక్షుడు కడకంచి మధుసూదన్, కోపా కోశాధికారి ఎండ్రు వైకుంఠం,యూత్ రాష్ట్ర నాయకుడు ఆలేటి రాజు, నాయకులు చౌదర్పల్లి శేఖర్, కర్రె శ్రీనివాస్, మోటే శ్రీనివాస్, మోటే లింగయ్య,పాశం శ్రీశైలం,మంగ రామకృష్ణ తోపాటు పలువురు కురుమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి




ప్రజాస్ఫూర్తి, ఖమ్మంజిల్లా : తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగినందుకు దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ పై చర్యలు తీసుకుని, రూ...35 లక్షలు ఇప్పించాలని భాదితులు వేసుకున్నారు.శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రఘునాధపాలెం మండలం జింకల తండా కు చెందిన బాణోత్ వాణి, బాణోత్ వెంకట్ మాట్లాడుతూ... తమ మాతృమూర్తి బాణోత్ పద్మ వద్ద ఖమ్మం గొల్లగూడెం రోడ్ లో ఉంటున్న సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ 35 లక్షలు అప్పు తీసుకున్నాడని తెలిపారు. రమేష్ సొంత తమ్ముడు కావడంతో తమ అమ్మ మధ్యవర్తిగా ఉండి కొంతమంది నుండి రమేష్‌కు అప్పు ఇప్పించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకుండా రమేష్ తప్పించుకుని తిరుగుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో గట్టిగా అడిగినట్లు తెలిపారు. డబ్బులు ఇస్తామని కబురు చేయడంతో జూన్ 27న వెళ్లగా మా వద్ద ఉన్న ప్రాంసరి నోట్లు చింపేసి బెదిరించాడని, దీనిపై నిలదీయడంతో తమపై దాడి చేసారని వాణి ఆవేదన వ్యక్తం చేసారు. పురుగుల మందు తాగి చావాలంటూ డబ్బాను మా అమ్మపైకి విసిరేసి దుర్భాషలాడాడని తెలిపారు. మనస్తాపం చెందిన మా అమ్మ పద్మ పురుగు మందు తాగి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఖానాపురం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసామని, వారం రోజులైనా పోలీసులు పట్టించుకోవడం లేదని తెలిపారు. తమపై దాడి చేసిన రమేష్ పై చర్యలు తీసుకుని, అప్పుగా తీసుకున్న 35 లక్షలను ఇప్పించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## సర్ ఫారాలు నింపడంలో ముస్లిం యువకుల ముందడుగు




ప్రజాస్ఫూర్తి, షాద్నగర్: నిరక్షరాస్యులు, అర్థం చేసుకోలేని వారికి సర్ ఫారాలను నింపి ఇవ్వడంలో సహకారాన్ని అందిస్తూ ప్రభుత్వ ప్రయత్నానికి తమ వంతు కృషి చేస్తున్నారు. ముస్లిం యువకులు. పట్టణంలోని ఆశియానా హోటల్ వెనుక భాగంలో గల ఫెమినా మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డిగ్రీలు చదువుతున్న మైనారిటీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. సర్ ఫారాలలో ఉన్న సందేహాలు, అనుమానాలు నివృత్తి చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు. కార్యక్రమంలో ఫెమినా మహిళా మండలి అధ్యక్షురాలు అలియా సుల్తానా, కౌన్సిలర్ రిజ్వానా బేగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముబారక్ అలీ ఖాన్, పర్వీన్, నాజియా, అబీబా, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## సీఐ కరుణాకర్‌కు మొక్కతో జన్మదిన శుభాకాంక్షలు




ప్రజాస్ఫూర్తి,భద్రాద్రికొత్తగూడెం:ఒకటో టౌన్ సీఐ ఎం. కరుణాకర్ జన్మదినం సందర్భంగా ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా పచ్చని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల్లో బొకేలకు బదులుగా మొక్కలను బహుమతిగా అందజేసే సంస్కృతిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది, ప్రకృతి ప్రేమికులు పాల్గొని సీఐ కరుణాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# అడిగినంత ఇచ్చేశారట

యశ్ టాక్సిక్ మూవీ కోసం కియారా అద్వానీ తీసుకున్న రెమ్యూనరేషన్ దక్షిణాది వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ మూవీలో బోల్డ్ రోల్ చేసినందుకు కియారా రూ.15 కోట్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. లేడీ సూపర్ స్టార్ నయనతార కంటే కియారానే ఎక్కువగా పారితోషికం అందుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. బోల్డ్ రోల్ కావడం, బాలీవుడ్‌తో పాటు సౌత్‌లో ఈ బ్యూటీకి ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకోని మేకర్స్ కూడా ఆమె అడిగినంత రెమ్యూనరేషన్ ఇచ్చారట. ఇటీవలే హీరోయిన్ల పాత్రలకు సంబంధించి ఓ స్పెషల్ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించగా రవి బస్రూర్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అందిస్తున్నారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీ ఆగస్ట్ 26న థియేటర్లలోకి రాబోతుంది.



# తమిళ టాక్ షోకు హోస్ట్‌గా..

మా ఇంటి బంగారం సక్సెస్‌తో ఫుల్ జోష్‌లో ఉన్న సమంత హోస్ట్‌గా కొత్త అవతారం ఎత్తబోతుంది. తెలుగులో కాకుండా మాతృభాష తమిళంలో సెలిబ్రిటీ టాక్ షో చేయబోతుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ సోనీలివ్‌లో ఈ షో స్ట్రీమింగ్ కాబోతుంది. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు సమాచారం. గతంలో వచ్చిన సెలిబ్రిటీ టాక్ షోలకు భిన్నంగా ఈ షో ఉండబోతున్నట్లు సమాచారం. కేవలం ఫిమేల్ సెలిబ్రిటీలే ఈ షోకు గెస్ట్‌లుగా రానున్నారట. హీరోయిన్లు, డైరెక్టర్లతో పాటు ఇండస్ట్రీలో ఇతర విభాగాల్లో పనిచేసే ఫిమేల్ టెక్నీషియన్ల వ్యక్తిగత జీవితం, తెర వెనుక వారు పడే కష్టాన్ని ఈ షో ద్వారా వెల్లడించబోతున్నట్లు సమాచారం. ఆగస్ట్ నుంచి స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. కొందరు గెస్ట్‌లను ఫైనల్ చేశారట కూడా. వారి ఎపిసోడ్స్ తాలూకు షూటింగ్ జూలైలోనే ఉంటుందట. కాగా సమంత జామ్ పేరుతో గతంలో తెలుగులో ఓ షో చేయగా ఇప్పుడు రెండోసారి హోస్ట్‌గా వ్యవహరించబోతోంది.




# పెద్ది ఓటీటీ డేట్ వచ్చేసింది

రామ్‌చరణ్ పెద్ది మూవీ థియేటర్లలో ఆడుతుండగానే ఓటీటీలోకి రాబోతుంది. నెల రోజుల తర్వాత స్ట్రీమింగ్ డేట్‌తో పాటు ప్లాట్‌ఫామ్ శనివారం కన్ఫామ్ అయ్యాయి. జూలై 9న నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. తెలుగుతో పాటు మరో నాలుగు భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. భారీ హైప్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించగా జగపతిబాబు ప్రత్యేక పాత్రలో కనిపించారు. శృతి హాసన్ ఓ స్పెషల్ సాంగ్‌తో అలరించింది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ కంపోజ్ చేయగా బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించాడు.

# రశ్మిక డబుల్ ధమాకా

నెల రోజుల గ్యాప్‌లో రెండు సినిమాలతో సందడి చేయబోతోంది నేషనల్ క్రష్ రష్మిక మందన్న. ఆమె ప్రస్తుతం తెలుగులో రణబాలితో పాటు మైసా సినిమాలు చేస్తోంది. రణబాలి సెప్టెంబర్‌లో రిలీజ్ కానుండగా మైసా మూవీ రిలీజ్‌కు సంబంధించి ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అక్టోబర్ 16న థియేటర్లలోకి రానున్నట్లు చెబుతోన్నారు. త్వరలోనే విడుదల తేదీపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుందట. ఇటీవలే కేరళలో పదహారు రోజుల పాటు క్లైమాక్స్ యాక్షన్ ఎపిసోడ్‌ను షూట్ చేశారు. ఆగస్ట్‌లోగా షూటింగ్ మొత్తం కంప్లీట్ కానున్నట్లు సమాచారం. ఇందులో గోండు జాతి యువతిగా కనిపించనుందట. ది గర్ల్‌ఫ్రెండ్ తర్వాత తెలుగులో రష్మిక చేస్తోన్న సెకండ్ ఫిమేల్ సెంట్రిక్ మూవీ ఇదే కావడం గమనార్హం. రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్నారు.



## పెళ్లిపీటలెక్కబోతున్న

# సోనియా సింగ్



సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సోనియా సింగ్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కబోతుంది. ప్రియుడు పవన్ సిద్ధూతో ఏడడుగులు వేయబోతుంది. జబర్దస్త్ వర్ష హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న కిస్సిక్ టాక్స్ షోకు గెస్ట్‌గా వచ్చిన ప్రోమో తాజాగా రిలీజ్ కాగా ఇందులో పెళ్లిపై వర్ష అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చింది. మొదట ఏమో మా పెళ్లి అయిపోయిందేమే అంటూ ఫన్నీగా రియాక్ట్ అయిన సోనియా ఆ వెంటనే సెప్టెంబర్ 2న రాత్రి 1.45 నిమిషాలకు సిద్ధూతో నా పెళ్లి జరగబోతుంది అంటూ అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది. హైదరాబాద్‌లో ఓ ఇల్లు కొనుక్కొని బెంజ్ కారు కూడా తీసుకున్నామని తెలిపింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.